g. It is clarified that in case of dematerialized Equity Shares, submission of the tender form and TRS to the Registrar is not required. After the receipt of the demat equity shares by the Clearing Corporation and a valid bid in the exchange bidding system, the bid shall be deemed to have been accepted for Eligible Shareholders holding equity shares in demat form.

h. Eligible Shareholders will have to ensure that they keep the depository participant (the **"DP"**) account active and unblocked. Further, Eligible Shareholders will have to ensure that they keep the bank account attached with the DP account active and updated to receive credit remittance due to acceptance of Buyback of shares by the Company. In the event if any equity shares are tendered to Clearing Corporation, excess dematerialized equity shares or unaccepted dematerialized equity shares, if any, tendered by the Eligible Shareholders would be returned to them by Clearing Corporation. If the security transfer instruction is rejected in the depository system due to any issue then such securities will be transferred to the shareholder broker's depository pool account for onward transfer to the Eligible Shareholder. In case of custodian participant orders, excess dematerialized shares or unaccepted dematerialized shares, if any, will be refunded to the respective custodian depository pool account.

i. Eligible Shareholders who have tendered their demat shares in the Buyback shall also provide all relevant documents, which are necessary to ensure transferability of the demat shares in respect of the tender form to be sent. Such documents may include (but not limited to): (a) duly attested power of attorney, if any person other than the Eligible Shareholder has signed the tender form; (b) duly attested death certificate and succession certificate/legal heirship certificate, in case any Eligible Shareholder is deceased, or court approved scheme of merger/amalgamation for a company; and (c) in case of companies, the necessary certified corporate authorizations (including board and/or general meeting resolution) etc.

**13.13 Procedure to be followed by Eligible Shareholders holding Equity shares in the Physical form:**

a. Eligible Shareholders who are holding physical equity shares and intend to participate in the Buyback will be required to approach their Shareholder Broker along with the complete set of documents for verification procedures to be carried including (A) Tender Form duly signed by all Eligible Shareholders (in case shares are in joint names, in the same order in which they hold the shares), (B) original share certificate(s), (C) valid share transfer form(s)/Form SH-4 duly filled and signed by the transferors (i.e. by all registered Shareholders in the same order and as per the specimen signatures registered with the Company) and duly witnessed at the appropriate place authorizing the transfer in favour of the Company, (D) self-attested copy of PAN card(s) of all Eligible Shareholders, (E) any other relevant documents such as power of attorney, corporate authorization (including board resolution/specimen signature), notarized copy of death certificate and succession certificate or probated will, if the original shareholder is deceased, etc., as applicable. In addition, if the address of the Eligible Shareholder has undergone a change from the address registered in the register of members of the Company, the Eligible Shareholder would be required to submit a self-attested copy of address proof consisting of any one of the following documents: valid Aadhaar card, voter identity card or passport.

b. Based on these documents, the Shareholder Broker shall place the bid on behalf of the Eligible Shareholders holding equity shares in physical form who wish to tender equity shares in the Buyback using the acquisition window of the Designated Stock Exchange. Upon placing the bid, the Shareholder Brokershall provide a TRS generated by the exchange bidding system to the Eligible Shareholder. TRS will contain the details of order submitted like folio no., certificate no., distinctive no., no. of equity shares tendered etc.

c. The Eligible Shareholders / Shareholder's Broker has to deliver the original share certificate(s) and documents (as mentioned above) along with the TRS either by registered post or courier or hand delivery to the Registrar (at the address mentioned at paragraph 15 below) within 2 (two) days of bidding by the Shareholder Broker. The envelope should be super scribed as **"Kaveri Seed Company Limited Buyback 2024"**. One copy of the TRS will be retained by Registrar to the Buyback and it will provide acknowledgement of the same to the Shareholder Broker/Eligible Shareholder.

d. Eligible Shareholders holding physical equity shares should note that physical equity shares will not be accepted unless the complete set of documents are submitted. Acceptance of the physical equity shares for Buyback by the Company shall be subject to verification as per the SEBI Buyback Regulations and any further directions issued in this regard. The Registrar to the Buyback will verify such bids based on the documents submitted on a daily basis and till such verification, the Designated Stock Exchange shall display such bids as 'unconfirmed physical bids'. Once Registrar to the Buyback confirms the bids, they will be treated as 'confirmed bids'.

e. In case any Eligible Shareholder has submitted equity shares in physical form for dematerialization, such Eligible Shareholders should ensure that the process of getting the equity shares dematerialized is completed well in time so that they can participate in the Buyback before the closure of the tendering period of the Buyback.

f. An unregistered shareholder holding equity shares in physical form may also tender their equity shares in the Buyback by submitting the duly executed transfer deed for transfer of shares, purchased prior to the Record Date, in their name, along with the offer form, copy of their PAN card and of the person from whom they have purchased shares and other relevant documents as required for transfer, if any.

**14. METHOD OF SETTLEMENT:**

Upon finalization of the basis of acceptance as per SEBI Buyback Regulations:

14.1 The settlement of trades shall be carried out in the manner similar to settlement of trades in the secondary market.

14.2 The Company will pay the consideration to the Company's Broker who will transfer the funds pertaining to the Buyback to the Clearing Corporation's bank accounts as per the prescribed schedule. For Equity Shares accepted under the Buyback, the Clearing Corporation will make direct funds payout to respective Eligible Shareholders. If Eligible Shareholders' bank account details are not available or if the funds transfer instruction is rejected by the Reserve Bank of India/an Eligible Shareholder's bank, due to any reason, then such funds will be transferred to the concerned Stock Broker's settlement bank account for onward transfer to such Eligible Shareholders.

14.3 For the Eligible Shareholders holding Equity Shares in physical form, the funds pay-out would be given to their respective Stock Broker's settlement accounts for releasing the same to the respective Eligible Shareholder's account.

14.4 In case of certain client types, i.e., NRI, foreign clients, etc. (where there are specific RBI and other regulatory requirements pertaining to funds pay-out) who do not opt to settle through custodians, the funds pay-out would be given to their respective Stock Broker's settlement accounts for releasing the same to the respective Eligible Shareholder's account. For this purpose, the client type details would be collected from the depositories, whereas funds payout pertaining to the bids settled through custodians will be transferred to the settlement bank account of the custodian, each in accordance with the applicable mechanism prescribed by BSE and the Clearing Corporation from time to time.

14.5 Details in respect of shareholder's entitlement for tender offer process will be provided to the Clearing Corporations by the Company or Registrar to the Buyback. On receipt of the same, Clearing Corporations will cancel the excess or unaccepted blocked shares in the demat account of the shareholder. On settlement date, all blocked shares mentioned in the accepted bid will be transferred to the Clearing Corporations.

14.6 In the case of inter depository, Clearing Corporations will cancel the excess or unaccepted shares in target depository. Source depository will not be able to release the lien without a release of IDT message from target depository. Further, release of IDT message shall be sent by target depository either based on cancellation request received from Clearing Corporations or automatically generated after matching with bid accepted detail as received from the Company or the Registrar to the Buyback. Post receiving the IDT message from target depository, source Depository will cancel/ release excess or unaccepted block shares in the demat account of the shareholder. Post completion of tendering period and receiving the requisite details viz., demat account details and accepted bid quantity, source depository shall debit the securities as per the communication/message received from target depository to the extent of accepted bid shares from shareholder's demat account and credit it to Clearing Corporation settlement account in target Depository on settlement date.

14.7 Any excess physical equity shares pursuant to proportionate acceptance/rejection will be returned back to the Eligible Shareholders directly by the Registrar. The Company is authorized to split the share certificate and issue a new consolidated share certificate for the unaccepted equity shares, in case the equity shares accepted by the Company are less than the equity shares tendered in the Buyback by Equity Shareholders holding equity shares in the physical form.

14.8 The lien marked against unaccepted equity shares will be released, if any, or would be returned by registered post or by ordinary post or courier (in case of physical shares) at the Eligible Shareholders' sole risk. Eligible Shareholders should ensure that their depository account is active till all formalities pertaining to the Buyback are completed.

14.9 The Company's Broker would also issue a contract note to the Company for the equity shares accepted under the Buyback.

14.10 The Equity Shares bought back in demat form would be transferred directly to the demat account of the Company opened for the Buyback (the "Company Demat Account") provided it is indicated by the Company's Broker or it will be transferred by the Company's Broker to the Company Demat Account on receipt of the equity shares from the clearing and settlement mechanism of the Stock Exchanges.

14.11 Eligible Shareholders who intend to participate in the Buyback should consult their respective Stock Broker for any cost, applicable taxes, charges and expenses (including brokerage), stamp duty etc., that may be levied including by the Shareholder's Broker upon the Eligible Shareholders for tendering equity shares in the Buyback (secondary market transaction). The Buyback consideration received by the Eligible Shareholders in respect of accepted equity shares could be net of such costs, applicable taxes, charges and expenses (including brokerage) and the Company accepts no responsibility to bear or pay such additional cost, charges and expenses (including brokerage and/or stamp duty) incurred solely by the Eligible Shareholders. The Shareholder's Brokers(s) would issue contract note and pay the consideration for the equity shares accepted under the Buyback.

14.12 The Equity Shares lying to the credit of the Company Demat Account and the equity shares bought back and accepted in physical form will be extinguished in the manner and following the procedure prescribed in the SEBI Buyback Regulations.

**15. COMPANY SECRETARY & COMPLIANCE OFFICER:**

The Company has appointed Sreelatha Vishnubhotla, Company Secretary as the compliance officer for the purpose of the Buyback (**"Compliance Officer"**). Investors may contact the Compliance Officer for any clarification or to address their grievances, if any, during office hours i.e. 10:00 a.m. to 5:00p.m. (IST) on any day except Saturday, Sunday and public holidays, at the following address:

Sreelatha Vishnubhotla, Company Secretary
Kaveri Seed Company Limited
**Regd. Office**:513-B, 5th Floor, Minerva Complex, SD Road, Secunderabad 500 003 Telangana
**Tel. No**.: Tel.: +91 40-49192345/55; Fax: +91-40-27811237,
**Email**: cs@kaveriseeds.in | **Website**: www.kaveriseeds.in

**16. INVESTOR SERVICE CENTRE AND REGISTRAR TO THE BUYBACK**

In case of any query, the shareholders may also contact Bigshare Services Private Limited, the Registrar to the Buyback / Investor Service Centre for the purposes of the Buyback, on any day except Saturday and Sunday and public holiday between 10:00 a.m. to 5.30 p.m. (IST) at the following address:-

**Bigshare Services Private Limited**
Office No S6-2, 6th Floor, Pinnacle Business Park,
Next to Ahura Centre, Mahakali Caves Road,
Andheri (East) Mumbai – 400093, India
**Tel**: +91 22 6263 8200; Facsimile: +91 22 6263 8299
**Email**: buybackoffer@bigshareonline.com
**Investor grievance email:** investor@bigshareonline.com
**Contact Person**: Mr. Jibu John
**Website**: www.bigshareonline.com
**SEBI Registration Number**: INR000001385

**17. MANAGER TO THE BUYBACK**

The Company has appointed the following as Merchant Banker to the Buyback:

BajajCapital

**Bajaj Capital Limited**
Mezzanine Floor, Bajaj House, 97,
Nehru Place, New Delhi -110019, India
**Tel No:** 011-41693000; 011-67000000
**Contact Person:** P. Balraj
**Email:** info@bajajcapital.com
**Website:** www.bajajcapital.com
**SEBI Registration Number:** INM000010544

**18. DIRECTORS' RESPONSIBILITY**

As per Regulation 24(i)(a) of the Buyback Regulations, the Board accepts responsibility for the information contained in this Public Announcement and for the information contained in all other advertisements, circulars, brochures, publicity materials etc. which may be issued in relation to the Buyback and confirm that the information in such documents contains and will contain true, factual and material information and does not and will not contain any misleading information.

For and on behalf of Board of Directors of **kaveri seed company limited**

| Sd/- | Sd/- | Sd/- |
|---|---|---|
| **G. V. Bhaskar Rao** | **C Mithunchand** | **Sreelatha Vishnubhotla,** |
| Chairman & Managing Director | Whole Time Director | Company Secretary & Compliance Officer |
| (DIN: 00892232) | (DIN: 00764906) | Membership No. ACS10317 |

Date : February 12, 2024
Place : Secunderabad

# ఆపరేషన్ ల్యాండ్ గ్రాబర్స్

- భూకబ్జాదారులపై కరీంనగర్ సిపి ఉక్కుపాదం
- వెంటాడి మరీ పట్టుకుని రిమాండ్‌కు తరలింపు
- తొమ్మిదిమంది కటకటాల్లోకి
- నలుగురు కార్పొరేటర్లు, రాజకీయ పలుకుబడి ఉన్న వారే!
- 'పుట్టనుంచి చీమలొచ్చినట్టు'గా 720 దాటిన బాధితుల సంఖ్య
- కేసులు వాపసు తీసుకోవాలని కాళ్లబేరానికి భూఆక్రమణదారులు
- ఏడు చోట్ల భూములను తిరిగిచ్చిన ఓ కార్పొరేటర్?

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

భూకబ్జాదారులపైనా, బుల్డోజర్ గ్యాంగ్‌పైనా కరీంనగర్ పోలీసు కమిషనరేట్ ఉక్కుపాదం మోపుతోంది. మెరుపు వేగంతో క్షేత్రస్థాయిలో పక్కా ఆధారాలు సేకరించి.. కలుగులో దాక్కున్న అక్రమార్కులను వెతికిమరీ పట్టుకుంటోంది. ఇలా ఒక్కటికాదు.. రెండు కాదు..మూడు వారాల్లో ఐదు కేసుల్లో తొమ్మిది మందిని జైలుకు పంపించింది. ఎన్నికల సమయం లో సిపిగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. అనంతరం ఆయన చేపట్టిన ఆపరేషన్ "అభిషేక్‌మహంతి ల్యాండ్‌గ్రాబర్స్ మిషన్"కు రోజుల వ్యవధిలోనే పుట్ట నుంచి చీమలొచ్చినట్టుగా 720 మంది బాధితులు న్యాయం కోసం ఠాణా మెట్లెక్కారు. దాంతో ఇప్పటికే ఫిర్యాదుదారులతో కాళ్లబేరానికి వెళున్నవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండగా.. ఓ కార్పొరేటర్ ఏడు చోట్ల కబ్జాపెట్టిన భూములు తిరిగి ఇచ్చేసినట్టు తెలిసింది. ఇదే సమయంలో కబ్జాచేసిన భూములను సంబంధిత వ్యక్తులకు తిరిగి ఇచ్చేయాలని, లేదంటే జైలు ఊచలు తప్పవని మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా ముఖంగానే అల్టిమేటం జారీ చేయడం గమనార్హం.

సిపిగా బాధ్యతలు చేపట్టిన అభిషేక్ మహంతి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం డిసెంబర్ 31న మీడియా ముఖంగా రెండు వాగ్దానాలు ప్రకటించారు. జిల్లాలో భూకబ్జాలు, గంజాయి వంటి నేరాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని రూపుమాపే కార్యక్రమే ప్రధాన ఏజెండాగా పెట్టుకున్నానని తెలిపారు. కమిషనరేట్ పరిధిలోని ఎకనామిక్స్ అఫెన్సెస్ వింగ్ (ఇవొడబ్ల్యు) ఏర్పాటు చేసి బాధితుల ఫిర్యాదులు తీసుకున్నారు. అందులో 'నా ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుని, భూమి కబ్జా చేస్తున్నారు' అని చెప్పులరిగేలా అధికారులు, ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరిగి వేసారిపోయిన సింగరేణి విశ్రాంత ఉద్యోగి రాజిరెడ్డి కేసును మొదటగా చేధించారు. బాధితున్ని వేధించిన 12వ డివిజన్ కార్పొరేటర్ తోటరాములు, బిఆర్ఎస్ పెద్దల సన్నిహితుడు చీటి రామారావును పక్కా ఆధారాలతో జనవరి 17న జ్యూడిషియల్ ఎదుట హాజరుపరిచి రిమాండ్ చేయించారు. ఒక్కసారిగా సంచలనం రేపిన ఈ కేసుతో బాధితులు ఒక్కొక్కరుగా ఠాణామెట్లెక్కడం ప్రారంభించారు. ఇఒడబ్ల్యు విభాగం ప్రత్యేక పోలీసు బృందాల ద్వారా ఆయా కేసుల ఆధారాల కోసం క్షేత్రస్థాయిలో సేకరించడం ఆరంభించారు. మూడు వారాల్లోనే ఆయా కేసుల్లో ప్రధాన నిందితులుగా ఉన్న వారిలో 21వ డివిజన్ కార్పొరేటర్ జంగిలిసాగర్, తీగలగుట్టపల్లి మాజీ ఎంపిటిసి కొమ్ము భూమయ్య, మరో వ్యక్తి గుంజ లక్ష్మణ్, బిఆర్ఎస్ పలుకుబడి నేత తోట శ్రీపతిరావు, 17, 18 డివిజన్ల కార్పొరేటర్ల భర్తలు కోల ప్రశాంత్, సుధగోని కృష్ణగౌడ్, మరోవ్యక్తి ఏలేటి భరత్‌రెడ్డి ప్రస్తుతం జైల్లో ఊచలు లెక్కిస్తున్నారు.

**భూకబ్జాల్లో ఒక్కో కేసు.. ఒక్కో రీతిన..**

1. 21వ డివిజన్ సాగర్ కేసులో రిమాండ్‌లో ఉన్న నిందితుడు..అదే ప్రాంతానికి చెందిన ప్రభుత్వ విశ్రాంత ఉపాధ్యాయుడు తాటిపల్లి లింగారెడ్డికి చెందిన 24.5 గుంటల భూమిలో తనకు నాలుగు గుంటలు ఇవ్వాలని, రూ.40 లక్షలు ముట్టుజెప్పాలని బెదిరించాడు. లేదంటే ఆ భూమిలో ఎలాంటి నిర్మాణాలూ సాగనివ్వకుండా మధ్యలో నుంచి రోడ్డు, డ్రయినేజీ వేయించాడు. అక్కడితో ఆగకుండా సదరు భూమిలో చేపట్టిన ఇంటి నిర్మాణాన్ని కూలగొట్టించాడ

2. ఫిబ్రవరి 1న అరెస్టయిన మాజీ ఎంపిటిసి కొమ్ము భూమయ్య..ఫేక్ డాక్యుమెంట్‌తో ఓ బాధితుని ఇల్లు కాజేసేందుకు చంపుతానని బెదిరించాడు. చొప్పదండి మండలం రాగంపేటకు చెందిన ఎలక్ట్రీషియన్ దీటి మధు 2013లో ఆరెపల్లి శివారులోని సర్వేనెంబర్ 311లోని 91 గజాల స్థలాన్ని కొనుగోలు చేసి మున్సిపల్ అనుమతులతో ఇల్లు నిర్మించుకున్నాడు. అదే స్థలానికి, ఇంటికి పంచాయతీ పరిధిలో సర్పంచ్.. గ్రామకార్యదర్శి ఫోర్జరీ సంతకాలతో పత్రాలు సృష్టించి ఖాళీ చేయాలని బెదిరించాడు. ఏకంగా ఇంటికున్న నెంబర్‌ను తొలగించి వేరే నెంబర్ ప్లేట్ తగిలించి మరీ చంపుతామని బెదిరించారు.

3. ఫిబ్రవరి 6న అరెస్టయిన ఆర్‌టిఎ మెంబర్ తోట శ్రీపతిరావు..నగరంలోని వివేకాందపురికాలనీకి చెందిన అనుమండ్ల రవీందర్ 2014లో తీగలగుట్టపల్లిలో 144 గజాల స్థలాన్ని కొనుగోలు చేసి 2023లో నిర్మాణం చేపట్టారు. నిర్మాణం చేపట్టినప్పటి నుంచి ఆ స్థలాన్ని కాజేయాలని చూసిన శ్రీపతిరావు గత నెల 10న అర్ధరాత్రి 12 మంది సొంత సైన్యాన్ని పంపించి నిర్మాణంలో ఉన్న పిల్లర్లను కూల్చేయించాడు.

4. ఫిబ్రవరి తొమ్మిదిన అరెస్టయిన ఇద్దరు కార్పొరేటర్ల భర్తల కేసులో.. లేని భూమికి తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి వేములవాడకు చెందిన గునుకుల రాజిరెడ్డికి అమ్మజూపి రూ.కోటీ 30లక్షలు తీసుకుని ముప్పుతిప్పలు పెట్టారు. తీరా తన సమస్యను పరిష్కరించాలని కోరగా ఇరువురు కార్పొరేటర్ల భర్తలు సెటిల్‌మెంట్ పేరుతో మరికొంత డబ్బు తీసుకుని చంపుతామని బెదిరించారు.

**మర్యాదగా భూములు తిరిగి ఇచ్చేయాల్సిందే : మంత్రి పొన్నం**

'కరీంనగర్ జిల్లాలో భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే నలుగురు కార్పొరేట్లు జైలుకెళ్లారు. మరో 15మంది వరకూ కబ్జాదారులు ఉన్నట్టు తెలిసింది. అధికారం ఉందని బీఆర్ఎస్, ఇతర నేతలు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. భూములు కబ్జా చేసిన వారిని వదిలిపెట్టబోం. వందలాది ఫిర్యాదులు వస్తున్నాయి. ఇప్పటికైనా మర్యాదగా భూములు సంబంధిత వ్యక్తులకు తిరిగి అప్పగించాలి' అని అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ అల్టిమేటం జారీ చేశారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

- తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమ
- 6న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణంలోని విద్యావనరుల కేంద్రంలో సోమవారం మధ్యాహ్న భోజన కార్మికుల ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెలో అందరూ భాగస్వాములై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రయివేట్ స్వచ్ఛంద సంస్థలకు అప్పగించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నూతన విద్యా విధానం-2022 చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించి, వంటకు సరిపోయే సిలిండర్లు, సరుకుల కొనుగోలుకు సబ్సిడీ రుణాలు అందజేయాలన్నారు. రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు అరికట్టాలన్నారు. వంట షెడ్లు, వంట పాత్రలు, కాటన్ దుస్తులు, సామాజిక భద్రతతో పాటు ప్రమాద బీమా, పిఎఫ్, ఇఎస్ఐ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు స్వప్న, రాష్ట్ర నాయకులు ఆంజనేయులు, ప్రజాసంఘాల నాయకులు కాన్గుల వెంకటయ్య, పిప్పళ్ల శివశంకర్, మండల అధ్యక్షులు పద్మ, గోజీ, లక్ష్మమ్మ, అలివేలు, ఆమనగల్, కడ్తాల్ మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## బావిలోపడి ఇద్దరు యువకుల మృతి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండల కేంద్రంలో బావిలో పడి ఇద్దరు యువకుల మృతిచెందడం కలకలం రేపింది. మృతులు తుమిడే హరీశ్ (22), కంబాల మహేష్ (22)గా పోలీసులు గుర్తించారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కంబాల మహేష్ సోదరుడి ప్రేమ వివాహం ఆదివారం జరిగింది. అదే రోజు సాయంత్రం తన స్నేహితుడు తుమిడే హరీశ్‌తో కలిసి బయటకు వెళ్లారు. రాత్రి అయినా ఇద్దరూ ఇంటికి రాలేదు. దీంతో కుటుంబీకులు చుట్టుపక్కల వెతికారు. సోమవారం వెకువజామున గ్రామ సమీపంలోని పొలాల్లో హరీశ్ ద్విచక్ర వాహనం కనిపించింది. ఆ తర్వాత వ్యవసాయ బావుల్లో వెతికారు. రౌత్ లింగయ్య వ్యవసాయ బావిలో ఇద్దరి చెప్పులు నీటిలో తేలాయి. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. కౌటాల సిఐ సాదిక్ పాషా, ఎస్ఐ సురేష్ ఘటన స్థలానికి చేరుకొని ఈతగాళ్ల సాయంతో ఇద్దరి మృతదేహాలను వెలికి తీశారు. అక్కడ చీకటిగా ఉండటంతో ప్రమాదవశాత్తూ జారి పడ్డారా...? లేక ఎవరైనా చంపిపడేశారా..? అన్నది తేలాల్సి ఉంది. బావి సమీపంలో మద్యం బాటిళ్ల ఉండటంతో.. వారు తాగి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. హరీశ్ తండ్రి తుమిడే శంకర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

## పరులకు సయ పడితేనే పదవికి సార్థకత

- జస్టిస్ శేషశయన రెడ్డి

ప్రజాశక్తి - కల్చరల్

ఎందరో ప్రభుత్వ పదవులు చేపట్టి వుండవచ్చుని కానీ ఆ అధికారంలో ఉన్నప్పుడు పరులకు సహాయ పడితే సార్థకత చేకూరుతుందని ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ శేష శయన రెడ్డి అన్నారు. రమణాచారి వివిధ పదవుల్లో ఉన్న సమయంలో అయన సహకారం పొందినవారు పదవీ విరమణ చేసిన తరువాత కూడా జన్మదిన సందర్భంలో తమ అభిమానం చూపటం అరుదైన విషయమని జస్టిస్ అభినందించారు. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదికపై జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్ నిర్వహణలో విశ్రాంత సివిల్ సర్వీస్ అధికారి కెవి రమణ జన్మదిన సందర్భంలో హాస్యానందం పత్రిక నిర్వహణలో జరిగిన కార్టూన్ పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం జరిగింది. ముఖ్య అతిథిగా జస్టిస్ శేష శయన రెడ్డి పాల్గొని మాట్లాడుతూ జీవిత ప్రయాణంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూసిన వ్యక్తులు వారి వారి రంగాల్లో అభివృద్ధి చెందుతారని అయన పేర్కొన్నారు. హాస్యానందం ప్రత్యేక సంచికను సంపాదకుడు పి రాము లాంఛనంగా డాక్టర్ రమణకు అంకితమిచ్చారు. డాక్టర్ రమణ మాట్లాడుతూ దినపత్రికలు తప్పని సరిగా కార్టూన్స్ ప్రచురించాలని కోరారు. కళా పోషకుడు చిల్ల రాజశేఖర రెడ్డి సాహితీ కిరణం సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు యువ కళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ ధార్మిక ప్రచారకుడు కృష్ణామాచార్యులు రచయిత్రి నిర్మల తదితరులు పాల్గొనగా కవి పెద్దూరి వెంకట దాసు కార్యక్రమ నిర్వాహించగా సంస్థ స్థాపకుడు గుదిబండి వెంకట రెడ్డి స్వాగతం పలికారు. కార్యక్రమానికి తొలుత శిరీష తన శిష్యులు నివేదిత, కిరణ్మయితో కూచిపూడి నృత్యం నర్తించారు

## ప్రశ్నలకు సమాధానాలిచ్చాకే నల్లగొండ సభకు వెళ్లాలి

- కెసిఆర్‌కు టిజెఎస్ లేఖ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కృష్ణా జలాల పరిరక్షణ కోసమంటూ నల్లగొండ సభకు వెళ్లే ముందు తామడిగే ప్రశ్నలకు సమాధానాలివ్వాలని తెలంగాణ జన సమితి (టిజెఎస్) బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్‌ను డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్ పలు ప్రశ్నలతో కె చంద్రశేఖర్‌రావుకు బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కృష్ణా, గోదావరి నదులపై ఉన్న ప్రాజెక్టులన్నింటినీ నదీ యాజమాన్య బోర్డులకు అప్పగించాలని 2021 జులై 15న కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసినప్పుడు సిఎం హోదాలో ఎందుకు మౌనంగా ఉన్నారు? ప్రాజెక్టుల నిర్వహణకు ఆయా యాజమాన్య బోర్డులకు రూ.200 కోట్లు చెల్లించాలని పెట్టిన డిమాండ్‌కు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులు జరిపింది వాస్తవం కాదా? భారత రాజ్యాంగం ప్రకారం నీరు రాష్ట్ర జాబితాలో ఉన్నప్పటికీ రాజ్యాంగ విరుద్ధంగా కేంద్రం లాగేసుకుంటుంటే, ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయించకుండా కేసీఆర్‌ను ఆపిందెవరు? అంటూ ప్రశ్నించారు. "గెజిట్ నోటిఫికేషన్‌లో రాష్ట్ర పరిధిలో వున్న ప్రాజెక్టులకు ఆరు మాసాలలో అనుమతులు సాధించుకోవాలని, లేనట్టయితే నోటిఫికేషన్ అమల్లోకి వచ్చిన రోజునే పనులు ఆపేయాలని చెప్పింది. మరి బిఆర్ఎస్ సర్కారు కృష్ణా నదిలో నీటిని వినియోగం చేసుకోవడానికి ఎన్ని ప్రాజెక్టులను పూర్తి చేశారు. ఎన్ని ప్రాజెక్టులకు అనుమతులు సాధించారు.? ఈ గెజిట్ అమలులోకి వస్తే ప్రాజెక్టు నిర్మాణాలు ఆగిపోయి, వాటి కోసం తీసుకునే రుణాలు వడ్డీతో సహా చెల్లించడం భారమని తెలిసి కూడా ఎందుకు కార్పొరేషన్ల పేరుతో అప్పులు తెచ్చారు? ఎందుకు లక్షల ఎకరాల భూమిని బలవంతంగా సేకరించారు? ఎస్సెల్‌బిసి ఎడమ కాలువకు, సొరంగం త్రవ్వకానికి పదేళ్ల పాలనలో ఎందుకు నిధులు కేటాయించలేదు?..." అంటూ ఆ లేఖలో నిలదీశారు.

## సిపిఎస్‌తో ఇబ్బందులు పడుతున్నారు..

- శాసన మండలిలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

సిపిఎస్ విధానంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తెలిపారు. సోమవారం శాసన మండలి లో ప్రత్యేక ప్రస్తావన సమయంలో ఈ ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఉద్యోగుల జీతాలు కూడా సకాలంలో అందరికీ వచ్చేలా చూడాలన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత పది జిల్లాలను 33 జిల్లాలు చేయటంతో ఉద్యోగుల, ఉపాధ్యాయుల బదిలీల సమస్య అపరిష్కృతం గా ఉందని తెలిపారు. ఎక్కువ జిల్లాల్లో భార్యా భర్తల బదిలీలు సర్దుబాటు కాలేదని చెప్పారు. వీటిపై మంత్రి దామోదర రాజనర్సింహ సమాధానమిస్తూ సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని సమాధానమిచ్చారు.

## సాగునీటిశాఖలో ఈ ఏడాది

- 56 మంది ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర సాగునీరు, అభివృద్ధి, ఆయకట్టు శాఖ లో 2024 సంవత్సరంలో 56 మంది ఇంజనీర్లు ఉద్యోగ విరమణ చేయనున్నారు. వీరంతా ఆయా హోదాల్లో పనిచేస్తున్నవారే కావడం గమ నార్హం. ఈ మేరకు ఆ శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా సోమవారం జిఒ నెంబరు 15 జారీ చేశారు. ఉద్యోగ విరమణ చేస్తున్నవారిలో ఇఎన్‌సి ఒకరు కాగా, సిఇలు నలుగురు, ఎస్‌ఇలు 22 మంది, ఇఇలు 19 మంది, డిఇలు పదిమంది ఉన్నారు. నిబంధనల ప్రకారం ప్రతియేటా ఆయా శాఖల నుంచి ఉద్యోగ విరమణ చేసే వారి వివరాలను ప్రకటించాల్సి ఉంది. ఈమేరకు సర్కారు ఆదేశాలిచ్చింది. ఇఎన్‌సి (జనరల్) పోస్టు కోసం ప్రయత్నం చేస్తున్న బి నాగేందర్‌రావు సైతం ఈ సంవత్సరం మే 31న ఉద్యోగ విరమణ చేస్తున్న విషయం విదితమే.

## నెల రోజుల్లో గ్రీన్ ఛానల్ ద్వారా ఉపకార వేతనాలు

- జూడా ప్రతినిధులకు మంత్రి దామోదర హామీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నెల రోజుల్లో ఉపకార వేతనాల పంపిణీ ప్రక్రియను గ్రీన్ ఛానల్ ద్వారా ప్రారంభించనున్నట్టు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో మంత్రి దామోదరను కలిసిన టి-జూడా ప్రతినిధులు ఆయనకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పెండింగ్ ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఆర్థికశాఖ కార్యదర్శిని కోరారు. డిస్ట్రిక్ట్ రెసిడెన్సీ ప్రోగ్రాంకు సంబంధించి పోస్ట్ గ్రాడ్యుయేట్లు ఎదుర్కొంటున్న హాస్టల్ సౌకర్యాలు తదితర విషయాలపై సమగ్ర నివేదకను రెండు రోజుల్లో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే ఉస్మానియా జనరల్ ఆస్పత్రి నూతన భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేయనున్నట్టు మంత్రి తెలిపారు.

## విద్యార్థినుల మరణాలపై సిటింగ్ జడ్జిచే విచారణ జరపాలి

- వైష్ణవి కుటుంబానికి న్యాయం చేయాలి
- కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జాన్‌వెస్లీ, స్కైలాబ్ బాబు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో సంక్షేమ హాసళ్లు, గురుకుల పాఠశాలలో జరుగుతున్న విద్యార్థినుల మరణాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జాన్‌వెస్లీ, స్కైలాబ్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సూర్యాపేటలోని ఇమాంపేట గురుకుల కళాశాలలో మృతిచెందిన వైష్ణవి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎన్‌టిఆర్ కాలనీలోని వైష్ణవి కుటుంబాన్ని కెవిపిస్ రాష్ట్ర బృందం పరామర్శించింది. విద్యార్థిని మృతికి సంబంధించిన వివరాలను తల్లిదండ్రులతో మాట్లాడి తెలుసుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గురుకుల కళాశాలలో వైష్ణవి మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ఉరేసుకుందని పాఠశాల ప్రిన్సిపల్, హాస్టల్ సిబ్బంది చెబుతున్నారు కానీ.. విద్యార్థిని శరీరంపై గాయాలు ఎలా అయ్యాయని ప్రశ్నించారు. కలెక్టర్, ఎస్‌పి చొరవ తీసుకొని విద్యార్థిని గదిని, గురుకుల కళాశాలను సందర్శించేందుకు తల్లిదండ్రులకు, సామాజిక సంఘాల నాయకులకు అవకాశం కల్పించాలని కోరారు. వైష్ణవి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. స్పష్టమైన ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సూర్యాపేటలో గురుకుల విద్యార్థిని, భువనగిరిలో సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థినుల మరణాలపై సమగ్ర వివరాలు తెలియాలంటే సిట్టింగ్ జడ్జిచే సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఎస్‌పి, కలెక్టర్ ఇప్పటివరకు వైష్ణవి కుటుంబాన్ని పరామర్శించకపోవడం సరికాదన్నారు. విద్యార్థినుల ఆత్మహత్యలపై ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ బృందంలో కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతివేల మాణిక్, జిల్లా కార్యదర్శి కోట గోపి, అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్గూరి గోవింద్, రాష్ట్ర నాయకులు బొట్ల శేఖర్, పల్లెర్ల లలిత, దేవదానం, అశోక్, సుభాష్, కొఠారి నర్సింహులు, నాయకులు నందిగామ సైదులు, టేకుల సుధాకర్, వెంకటరమణ, భాగ్యమ్మ, దుర్గయ్య తదితరులు ఉన్నారు.

## విద్యుద్ఘాతంతో కానిస్టేబుల్ మృతి

- వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలు తగిలి..

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

వన్యప్రాణుల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు తగిలి కానిస్టేబుల్ మృతిచెందాడు. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి జిల్లా కాటారం మండల పరిధి నస్తూర్‌పల్లి గ్రామ అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తున్నారనే సమాచారంతో స్థానిక పోలీసులతో కలిసి కానిస్టేబుల్ ప్రవీణ్ (32) కూంబింగ్‌కు వెళ్లారు. ఈ క్రమంలో వణ్యప్రాణులు వేట కోసం ఏర్పాటు చేసిన విద్యుత్తు వైర్లు తగిలి ప్రవీణ్ అక్కడికక్కడే మృతిచెందారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి తరలించారు. అనంతరం కుటుంబీకులకు అప్పగించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి కేసు దర్యాప్తు చేపట్టారు. విద్యుత్ వైర్లు అమర్చిన వారి కోసం గాలింపు ముమ్మరం చేశారని, ప్రవీణ్ మృతికి కారణమైన వేటగాళ్లను పోలీసులు అదుపులో తీసుకొని విచారిస్తున్నట్టు తెలిసింది.

## గురుకుల' ఆత్మహత్యలపై అసెంబ్లీలో చర్చించాలి

- వరుస ఘటనలపై సిఎం స్పందించాలి
- డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

వసతి గృహాల్లో విద్యార్థినుల వరుస ఆత్మహత్యలకు ప్రభుత్వం బాధ్యత వహించాలని, అసెంబ్లీలో చర్చించాలని బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని దామోదరం సంజీవయ్య సంక్షేమ భవన్ వద్ద సోమవారం బిఎస్‌పి ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగానే విద్యాసంస్థల్లో చదువుతున్న 60 లక్షల మంది పేద విద్యార్థులు బాల్యంలోనే సమాధులయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యార్థినుల వరుస ఆత్మహత్యలపై సిఎం ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. మృతుల తల్లిదండ్రులు రోడ్డుపై బైటాయించి ధర్నా చేస్తున్నా ప్రభుత్వ స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ సంక్షేమ శాఖలకు మంత్రులను నియమించి, విద్యార్థినుల కుటుంబాలకు రూ కోటి ఎక్స్‌గ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమండ్ చేశారు. ఆధిపత్య వర్గాల పిల్లలు చదివే అంతర్జాతీయ స్థాయి పాఠశాలల్లో వందమంది విద్యార్థులకు ఒక సైకాలజిస్టు ఉంటారని.. పేద విద్యార్థులు చదివే విద్యాలయాల్లో కౌన్సెలర్లను ఎందుకు నియమించడంలేదని ప్రశ్నించారు. గురుకులాలు జైలుకన్నా దారుణంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచుతామన్న హామీ ప్రకటనలకే పరిమితమైందని.. కొత్త ప్రభుత్వం కూడా అలాగే మోసం చేస్తోందన్నారు.

గురుకులాల ఉద్యోగులకు వేతనాలు రాకపోవడం శోచనీయమన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ సంక్షేమ శాఖలకు మంత్రులను ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. డబ్బున్న శాఖలకే మంత్రులను కేటాయిస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల హామీల కంటే సంక్షేమ గురుకులాల్లో చదివే పేద బిడ్డల ప్రాణాలకు గ్యారంటీ ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో విద్యార్థినుల వరుస ఆత్మహత్యలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎంవిఎఫ్ జాతీయ కన్వీనర్ ఆర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థినుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలుగానే భావించాలన్నారు. సంక్షేమ గురుకులాలు, వసతి గృహాలపై ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్, ఖర్చు చేస్తున్న నిధులపై సోషల్ ఆడిట్ జరపాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో బిఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ ఆర్య, నాయకులు రుద్రవరం సునీల్, చరణ్ దాస్, లింగం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి మాటున అవినీతి

- ప్రశ్నించినందుకే బిఆర్ఎస్ నుంచి బహిష్కరణ
- బిఆర్ఎస్‌కు మూకుమ్మడి రాజీనామా చేసిన కౌన్సిలర్లు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

సూర్యాపేట జిల్లా కేంద్రంలో అభివృద్ధి మాటున జరిగిన అవినీతిని ప్రశ్నించినందుకే తనను పార్టీ నుంచి బహిష్కరించారని 31వ వార్డు కౌన్సిలర్ కొండపల్లి నిఖిల దిలీప్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ నుంచి బహిష్కరణకు గురైన జిల్లా నాయకులు కొండపల్లి దిలీప్‌రెడ్డి, కౌన్సిలర్ నిఖిలకు మద్దతుగా 15 మంది అసమ్మతి కౌన్సిలర్స్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. సోమవారం సూర్యాపేట పట్టణంలోని కొండపల్లి నిఖిల దిలీప్‌రెడ్డి నివాసంలో వారు విలేకర్లతో మాట్లాడారు. బిఆర్ఎస్‌లో కష్టపడి పనిచేసే వారికి విలువ లేదన్నారు. జనంలో మంచిగా ఓ వ్యక్తి ఎదిగితే ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డికి నచ్చదని, ఎలాగైనా అణచివేస్తారని ఆరోపించారు. అవినీతి ని ప్రశ్నిస్తే పార్టీ నుంచి బహిష్కరిస్తారా పదేళ్ల నుంచి పని చేసిన తమకు ఇచ్చే గౌరవం ఇదా అని ప్రశ్నించారు. కనీసం మా వార్డుల్లో జరిగిన అభివృద్ధి పనుల శిలాఫలకాలపై కౌన్సిలర్ల పేరు పెట్టేందుకు కూడా అంగీకరించ లేదన్నారు. జగదీశ్‌రెడ్డి మూడుసార్ల గెలుపులో తాము కీలకపాత్ర పోషించామని, మున్సిపాలిటీలో తప్ప ఆయనకి ఎక్కడా ఓట్లు పడలేదన్నారు. తాము వార్డులో ఉంటామని, ప్రజల మనుషులుగా చలామణి అవుతామని ప్రజా సమస్యలపైనే అవిశ్వాసానికి వెళ్లామ న్నారు. బిఎస్‌పిలో చేరిన కృపాకర్‌ను దగ్గరకు తీసుకున్న జగదీశ్‌రెడ్డి తమని దూరంపెట్టి పార్టీ నుంచి బహిష్కరిస్తు న్నట్టు ప్రకటించడం విచారకరమన్నారు. తామంతా కలిసికట్టుగా ఉంటామని భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు బచ్చలకూరి శ్రీనివాస్, జహీర్, ఎలిమినేటి అభినయ్, అనపర్తి రాజేష్, అనంతుల యాదగిరి, రాపర్తి శ్రీనివాస్, మామిడి గౌరయ్య, జ్యోతి కరుణాకర్, రవినాయక్, నాయకులు గండూరి రమేష్, లింగానాయక్, సిరివెళ్ల శబరి, కుంభం రాజేందర్, మకట్‌లాల్ తదితరులు ఉన్నారు.